Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 6 ] AMARAVATI, TUESDAY, FEBRUARY 5, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th February, 2019.

## L. A. Bill No. 6 of 2019

### A BILL FURTHER TO AMEND SRI VENKATESWARA INSTITUTE OF MEDICAL SCIENCES UNIVERSITY ACT, 1995.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called Sri Venkateswara Institute of Medical Scicnccs University (Amendment) Act, 2019. Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In Sri Venkateswara Institute of Medical Sciences University Act, 1995 in section 9, for clause (8), the following clause shall be substituted, namely,- Amendment of section 9

"(8) the Director, Visakha Institute of Medical Sciences, Visakhapatnam;". Act No. 12 of 1995

## STAEMENT OF OBJECTS AND REASONS

Sri Venkateswara Institute of Medical Sciences, Tirupati was established as an University by an Act No. 12 of 1995 and the University shall be governed by the following authorities of the Institution:

a. The Governing Council;
b. The Executive Board;
c. The Academic Senate; and
d. The Finance Committee.

As per Section 9 (8) of Sri Venkateswara Institute of Medical Sciences University Act,1995 (Act 12 of 1995), the Director, Nizam's Institute of Medical Sciences, Hyderabad is the member of SVIMS Governing Council. He was being called for the Governing Council Meetings in the United State of Andhra Pradesh. But after the bifurcation of State of Andhra Pradesh into State of Telangana and Residuary State of Andhra Pradesh w.e.f. 2nd June, 2014, NIMS Director is not attending the Governing Council meetings of SVIMS, inspite of intimation and invitation.

In this connection it is submitted that even after bifurcation period, the NIZAMs Institute of Medical Sciences, Hyderabad is continuing the Director-cum-Vice Chancellor of SVIMS as Special Invitee for NIMS Governing Council meeting, but they are not inviting the Director of SVIMS to attend the Governing Council meeting of NIMS. Even for latest Governing Council meeting of NIMS, SVIMS Director was not invited to the meeting.

The Governing Council of SVIMS, in its meeting held on 20.02.2018, passed resolution to replace the Director, NIMS, Hyderabad with the Director, VIMS, Visakhapatnam.

Accordingly, Government have decided to amend the Sri Venkateswara Institute of Medical Sciences University Act, 1995 suitably.

The Bill seeks to give effect to the above decision.

**N. Md. FAROOK,**
Minister for Minority Welfare and Medical Education.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of this Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**N. Md. FAROOK,**
Minister for Minority Welfare and Medical Education.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Sri Venkateswara Institute of Medical Sciences University (Amendment) Bill,2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**N. Md. FAROOK,**
Minister for Minority Welfare and Medical Education.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c.)

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, ఫిబ్రవరి నెల, 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 6వ శాసనసభ బిల్లు

**శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ చట్టము, 1995ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2019 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోకి రావలెను.

2. శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ చట్టము, 1995లోని 9వ పరిచ్ఛేదములో ఖండము (8)కు బదులుగా ఈ క్రింది ఖండమును ఉంచవలెను, అదేదనగా,- 9వ పరిచ్ఛేదమునకు సవరణ. 1995లో 12వ చట్టము.

"(8) డైరెక్టరు, విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ, విశాఖపట్నం;".

## ఉద్దేశాలు - కారణాలు

1995లో 12వ చట్టము ద్వారా తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థను ఒక విశ్వవిద్యాలయముగా రూపొందించడం జరిగింది మరియు సదరు విశ్వవిద్యాలయము సంస్థకు చెందిన ఈ క్రింది ప్రాధికార సంస్థలచే నియంత్రించబడవలెను:

(ఎ) పాలక మండలి;

(బి) కార్యపాలక బోర్డు;

(సి) అకడమిక్ సెనేటు; మరియు

(డి) ఆర్థిక కమిటి.

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ చట్టము, 1995 (1995లో 12వ చట్టము)లోని 9(8)వ పరిచ్ఛేదము ప్రకారము, హైదరాబాదులోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ డైరెక్టరు, స్విమ్స్ పాలకమండలి సభ్యునిగా ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలకమండలి సమావేశములకు ఆయన ఆహ్వానించబడుతూ ఉండేవారు. కానీ, 2 జూన్, 2014 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తెలంగాణ మరియు అవశేష ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన తరువాత వర్తమానం పంపి ఆహ్వానించినప్పటికీ నిమ్స్ డైరెక్టరు స్విమ్స్ సమావేశములకు హాజరగుటలేదు.

రాష్ట్ర విభజన తరువాత కూడా హైదరాబాదులోని నిమ్స్ వైద్య విజ్ఞాన సంస్థ, స్విమ్స్ డైరెక్టరు-కమ్-వైస్ ఛాన్సలరును నిమ్స్ పాలక మండలి సమావేశమునకు ప్రత్యేక ఆహ్వానితునిగా కొనసాగిస్తున్నదనీ కానీ నిమ్స్ పాలకమండలి సమావేశమునకు హాజరు కమ్మని స్విమ్స్ డైరెక్టరును వారు ఆహ్వానించుట లేదనీ ఈ సందర్భంగా తెలియజేయడమయింది. ఇటీవల జరిగిన నిమ్స్ పాలక మండలి సమావేశమునకు కూడా స్విమ్స్ డైరెక్టరును ఆహ్వానించలేదు.

హైదరాబాదులోని నిమ్స్ డైరెక్టరుకు బదులుగా విశాఖపట్టణంలోని విమ్స్ డైరెక్టరును ఉంచాలని 20-02-2018 తేదీన జరిగిన సమావేశములో స్విమ్స్ పాలకమండలి తీర్మానాన్ని ఆమోదించింది.

తదనుసారంగా శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ చట్టము, 1995ను తగిన విధంగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

ఎన్.ఎండి. ఫరుక్,

వైద్య విద్య మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలా వరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

**ఎన్.ఎం.డి. ఫరుక్,**

వైద్య విద్య మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2019 ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఎన్.ఎండి.ఫరుక్,
వైద్య విద్య మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

---x---

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.